# గుంటూరు వార్త

# విద్యావ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వం దృష్టి

గుంటూరు,ఆగస్టు 4, ప్రభాతవార్తః విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తగిన కృషిచేస్తోందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. గుంటూరు నగర శివారు 26వ డివిజన్ అంకిరెడ్డిపాలెంలో గురువారం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అప్పిరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి అనంతరం

**- ఎమ్మెల్సీ అప్పిరెడ్డి - అంకిరెడ్డిపాలెంలో జూనియర్ కళాశాల ప్రారంభం**



ఇక్కడ పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఇక్కడే చదువుకొనే అవకాశం లభించిందన్నారు. కొత్త కళాశాల ఏర్పాటు వల్ల అంకిరెడ్డిపాలెంతో పాటుగా నల్లపాడు, చల్లావారిపాలెం, లింగాయపాలెం, లాలుపురం, పొత్తూరు, వెంగళాయపాలెం తదితర గ్రామాల విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్, నాడు-నేడు, అమ్మవడి తదితర కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని వివరించారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహనరెడ్డి విద్యారంగానికి విశేషమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తరగతి గదులను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి, ఉప విద్యాశాఖాధికారి కె.సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మణికుమార్, నల్లపాడు హెచ్‌ఎం విజయలక్ష్మి, కాటూరి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు(లాలుపురం), మాజీ సర్పంచ్ శ్యామల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జావలిన్‌త్రో మీట్ బ్రోచర్ విడుదల

గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 4, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా,సహస్ర ఆర్థో అండ్ న్యూరో సెంటర్ సౌజన్యంతో జాతీయ జావలిన్ డే ను ఈనెల 7వ తేదిన పురస్కరించుకొని బి.ఆర్.స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా జావిలిన్ త్రో మీట్ బ్రోచర్‌ను గురువారం స్థానిక కొత్తపేటలోని సహస్ర ఆర్థో అండ్ న్యూరో సెంటర్‌లో ప్రముఖ వైద్యులు డాక్టర్ మామిళ్ళపల్లి శివకుమార్,జిల్లా



అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్,ఛైర్మన్ జి.శేషయ్యలు ఆవిష్కరించారు.ఈ పోటీలు అండర్ 14,16,18,20 బాలబాలికల విభాగంలో మరియు పురుషులు,మహిళల విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆగస్టు 7వ తేది ఉదయం 8గంటలకు బి.ఆర్.స్టేడియంలో రిపోర్టు చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా మాజీ జాతీయ జావలిన్ త్రోయర్లు జిజె కిషోర్,కె.వి.శంకరరావులను సన్మానిస్తున్నట్లు తెలిపారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహనా ర్యాలీ

పెదనందిపాడు, ఆగష్టు 4, ప్రభాతవార్త : తల్లిపాల వార్షికోత్సవంలో భాగంగా గురువారం పెదనందిపాడు గ్రామం బిసీ3 కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు.మహిళా శిశు సంక్షేమశాఖ సూపర్‌వైజర్ ఎస్ భారతీ మాట్లాడుతూ తల్లిబిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిగా ఉపయోగిస్తాయి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని



వివరించారు.పెదనందిపాడు ఎన్టీఆర్ కాలనీలో చిన్నపిల్లలకు మ్యారేజి జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఈవో శ్రీనివాసరావు,పృద్వీ,మహిళా పోలీసులు బిందుమాధవి,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రం అందజేసిన వీసి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు4, ప్రభాతవార్త: వర్సిటీలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మృతిచెందిన ఉద్యోగి డి.శ్రీనివాస్‌కు వర్సిటీ నివాళి అర్పించింది. ఆయన భార్య నాగమల్లేశ్వరికి గురువారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం వర్సిటీ కల్పించింది.వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు వీసి రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణకు ధన్యవాదాలు తెలిపారు.

## సమాజం తలదించుకునేలా ఎంపి వికృతచేష్టలు

గుంటూరు అర్బన్, ఆగష్టు 4, ప్రభాతవార్త : సభ్య సమాజం తలదించుకునేలా అనంతపురం ఎంపి గోరంట్ల మాధవ్ వికృత చేష్టలున్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శించారు.గురువారం స్థానిక గుజ్జనగుండ్లలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ



**తెదేపా సీనియర్ నేత డాక్టర్ నిమ్మల విమర్శ**

ప్రజావంద్యతతో పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్న గోరంట్ల మాధవ్ దిక్కుమాలిన పనిచేసి దొరికిపోవడమే కాక తెలుగుదేశం పార్టీ నేతలు మీడియాపై నిందలేయడం సిగ్గుచేటన్నారు.ఒక ఎంపి కి సంబంధించిన ప్రైవేటు వీడియోకు,తెలుగుదేశం పార్టీ నాయకులకి ఎటువంటి సంబంధం లేదన్నారు.ఆడబిడ్డ జీవితంతో ఆడుకుని ఆమెను మానసికక్షోభకు గురిచేసిన ఎంపి పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చట్టం ముందు సామాన్యులైన ప్రజాప్రతినిధులైనా సమానమేనన్నారు.రాష్ట్ర ప్రజలు ఎంపి మాధవ్ విశ్వరూపం చూశాక ఛీ కొడుతున్నారని ఆరోపించారు.పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలు ప్రస్తావించకుండా ఎంపి చేసిన వికృత చేష్టలు క్షమించరానిదని మండిపడ్డారు.వైకాపా ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ కరువైందన్నారు.సీఎం జగన్ ఎంపిపై చర్య తీసుకొని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.రానున్న కాలంలో వైకాపాను రాష్ట్రప్రజలు గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేశారు.

# ఇంటింటికీ మంచినీటి కుళాయి

గుంటూరు,ఆగస్టు4, ప్రభాతవార్త ప్రతినిధి: పేదల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రమాణంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్ మరియు టెక్నాలజీ, గనులు, భూగర్భ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.. గురువారం తాడికొండ మండలంలోని కంతేరు గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రితోపాటు తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.. కంతేరు గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.240.31 లక్షల అంచనాలతో ఇంటింటికీ కుళాయల

**అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు**
**-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు బాగుందంటూ కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి మంత్రి ప్రశంస**

ద్వారా మంచినీటి సరఫరా చేసే పనుల శంకుస్థాపనశిలాఫలాకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం మంత్రి మాట్లాడారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతోనే జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటికికీ కుళాయిలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం వారికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటంతోపాటు సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాజధాని ప్రాంతంలోని తాడికొండ నియోజకవర్గంలోని గ్రాఆల్లో అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తిచేసయటం జరుగుతుందన్నారు. జిల్లాలో సంక్షేమ , అభివృద్ధికార్యక్రమాలను సక్రమంగా అమలు జరిగేలా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి,జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు



తాడికొండ నియోజకవర్గం కంతేరులో జల్‌జీవన్ మిషన్ పనుల శంకుస్థాపనలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తదితరులు

మాట్లాడారు. ఈసందర్భంగా కంతేరులో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ఎన్నారై సింగపూర్ తెలుగు అసోసియేషన్‌అధ్యక్షుడు రామ కోటిరెడ్డిని మంత్రి రామచంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు..జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సత్యనారాయణ, రాష్ట్ర కృష్ణబలిజ పూసల కార్పొరేషన్ ఛైర్మన్ కోలా భవానీ, గుంటూరు డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, జడ్పీటిసి గుడిమెట్ల జ్యోతి, తహాశీల్దార్ ఫణీంద్రబాబు, ఎమ్డీఓ జె.మోహనరావు, ఎంపిటిసి వలపర్ల కల్పన, ఎంపిపి తాళ్ల భాగ్యలక్ష్మి, సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, వైకాపా నేతలు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, నూతలపాటి హనుమయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## శనివారం సిటీలో 'ఆజాదీ కా అమృత్' ర్యాలీ

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి: ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 6వ తేదీ (శనివారం) ఉదయం 6 గంటలకు కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలు, ఆటోవర్కర్స్, యూనియన్లు , ట్రేడ్ యూనియన్స్, వివిధ రకాల షాపుల యజమాన్యం, కళాభిమానులు, సాహిత్య ప్రియులు, క్రీడాభిమానులు, అన్నివర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## యార్డుకు 27వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, ఆగష్టు4,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 27,418 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 29,771 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 4,877 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.12,300నుంచి 23,000 వరకు, 273 నంబర్ రకం రూ.15,000 నుంచి రూ.20,500 వరకు, 341 నంబర్ రకం రూ.10,200 నుంచి 26,500 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.10,500 నుంచి 27,000వరకు,తాలురకం రూ.4,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు4, ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'లో భాగంగా గురువారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అంబేద్కర్ ఛైర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం చాలా గొప్పదని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి నడుస్తుందన్నారు. 75ఏళ్ళ స్వాతంత్ర్య వేడుకల్లో మనం పరిశీలిస్తే ఎన్నో గొప్ప విజయాలు సాధించామన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ నిర్వహణ చాలా హర్షించదగినదన్నారు. అందులో భాగంగా నిర్వహించిన 'సే నో టు డ్రగ్స్' అంశం యువతను, సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



ఉదయం 10గం॥లకు న్యూఢిల్లీలోని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్ నషా ముక్త్ భారత్ అభియాన్‌పై ప్రత్యక్ష ప్రసారం ద్వారా సందేశం ఇచ్చారు. అనంతరం వర్సిటీ విద్యార్థులకు 'నో సే టు డ్రగ్' అంశంపై క్విజ్, డిబేట్, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.శ్రీనివాసరావు, పరిశోధకులు జె.అనీల్‌కుమార్, పి.రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైంది'

గుంటూరు మెడికల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : రోగులు త్వరగా కోలుకునేలా సేవలందించే నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని జిజిహెచ్ గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ కె.వి.తులశమ్మ పేర్కొన్నారు.గురువారం సిస్టర్ కేర్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల క్యాపింగ్,క్యాండిల్ లైటింగ్,ఓత్ టేకింగ్ సెరిమనీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తులశమ్మ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో




ఉంటూ సమాజానికి ఎంతో సేవచేసిన నైటింగేల్,మదర్ థెరిసా లాంటి వారిని స్పూర్తిగా తీసుకొని నర్సింగ్ విద్యార్థినులు వృత్తిలో రాణించాలని సూచించారు.కళాశాల నిర్వాహకులు డాక్టర్ సయ్యద్ రసూల్ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధత,ధీనుల పట్ల అంకితభావం అలవర్చుకొని విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.రోగులను తమ కుటుంబ సభ్యులుగా భావించి సేవాభావంతో విద్యార్థులు పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేర్ డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీర్ హుస్సేన్,అడ్వయిజర్ మోహిద్దీన్,డైరెక్టర సమీన,జిజిహెచ్ గ్రేడ్ 2 సూపరింటెండెంట్ లు సమీనా బేగమ్,పద్మ,సిస్టర్ కేర్ నర్సింగ కళాశాల ప్రిన్సిపాల్ జె.ధనలక్ష్మి,వైస్ ప్రిన్సిపాల్ ఎం.కృష్ణకుమారి,భువనేశ్వరీ పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర వసతిగృహాల్లో విసి ఆకస్మిక తనిఖీ



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు4, ప్రభాతవార్త: వర్సిటీలోని బాలుర వసతిగృహాలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సాయంత్రం 4గం॥ల సమయంలో నేరుగా బాలుర వసతిగహాల్లోని కామన్ డైనింగ్‌హాల్‌కు వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందిస్తున్న అల్పాహారం, భోజనం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. భోజనంలో నాణ్యత, అల్పాహారం రుచిని పరిశీలించారు. ఛీఫ్ వార్డెన్ డాక్టర్ నాగరాజు వసతిగృహాల నిర్వహణ వివరాలను వీసితో చర్చించారు.

## సుప్రీంకోర్టు చొరవపై 'అవగాహన' హర్షం

గుంటూరు కల్చరల్, ఆగస్టు4, ప్రభాతవార్త : ఎన్నికల వేళల్లో రాజకీయ పార్టీలు ఉచితహామీలు ఇవ్వడం సర్వసాధారణమై పోయిందని,ఈ ఉచిత పథకాల పంపిణీ కార్యక్రమాలను అడ్డుకోవడానికి అందరూ ముందుకు రావాలని ఇది తీవ్రమైన వ్యవహారమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం తర్వాత చర్యలపై ఆదేశాలివ్వడంపై అవగాహన సంస్థ హర్షం ప్రకటించింది. ఎన్నికల్లో లబ్ధికోసం,ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు వివక్ష పూరితంగా హామీలిస్తున్నాయని,హేతుబద్ధత లేని ఉచిత పథకాలను ప్రకటిస్తున్నాయని ప్రజలందరి తరుపున న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయ్ ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేయగా సుప్రీంకోర్టు దాన్ని స్వీకరించి విచారణ ప్రారంభించటాన్ని అవగాహన సంస్థ స్వాగతిస్తుంది.ఏపార్టీకూడా ఉచితాలను వ్యతిరేకించదని,అందరికీ ఉచితాలు కావాలంటారని వ్యాఖ్యానించిన ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రమణ అభిప్రాయాలతో అవగాహన సంస్థ ఏకీభవిస్తుంది.ఈ ఉచితాల అంశంపై తనవైఖరిని తెలియజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించడం ఈ హామీల నియంత్రణకు అత్యున్నతస్థాయి కమిటీ ఏర్పాటు అవసరమని అభిప్రాయపడటం దేశ ప్రజలందరి అభిప్రాయమని అవగాహన సంస్థ పేర్కొంది.ఉన్నతస్థాయి కమిటీలో నీతిఆయోగ్,ఆర్థికసంఘం,లా కమీషన్, ఆర్‌బిఐ లతోపాటు పాలక,ప్రతిపక్షాలకు చెందినవారు సభ్యులుగా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొనటం స్వాగతించాల్సిన అంశమని అవగాహన సభ్యులు పేర్కొనా్రు.

## ఎస్ఆర్ఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

మంగళగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త : గ్రామీణ నిరుద్యోగ యువతకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచితంగా ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు ఏపి ఎస్ఆర్ఎం యూనవర్సిటీ నిర్ణయించింది.ఈనెల 22వ తేది నుండి నాలుగు వారాల పాటు యువతీయువకులకు ఇన్‌స్టిట్యూషనల్ సోషల్ రెస్పాన్స్ కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ అందించనుంది.10వ తరగతి పాసైనవారు ఈ శిక్షణ పొందేందుకు అర్హులని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య వజ్జా సాంబశివరావు పేర్కొన్నారు.ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్,

**-ఈనెల 22నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ**

మైక్రోసాఫ్ట్ ఆఫీస్ కోర్సుల ద్వారా వెబ్ డిజైన్ ప్రిన్సిపాల్స్,హెచ్‌ఎంఎల్,కాస్కాడింగ్ స్టైల్ షీట్స్,పవర్‌పాయింట్,ఇంటర్నెట్ టెక్నాలజీ వంటి అంశాల్లో సమగ్ర శిక్షణ అందించనున్నామని వివరించారు.ప్రతిరోజూ సాయంత్రం 5 నుండి 6.30గంటల మధ్య శిక్షణ తరగతులు ఉంటాయని,డాక్టర్ దినేష్‌రెడ్డి శిక్షణా తరగతుల కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారని విసి విఎస్‌రావు పేర్కొన్నారు.కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెచ్‌డి మరియు ఇంజినీరింగ్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ టి.రఘునాథన్,డీన్ డాక్టర్ బివి బాబులు శిక్షణ తరగతులను పర్యవేక్షిస్తుంటారని ఆసక్తిగల గ్రామీణ యువతీయువకులు 9603619192 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని విఎస్‌రావు కోరారు.ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకూ శిక్షణ తరగతులు ఉంటాయని,శిక్షణ పూర్తిచేసుకున్న నిరుద్యోగులకు సర్టిఫికేట్ ప్రదానం చేయడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆజాది కా అమృత్ మహోత్సవ్‌ను విజయవంతం చేయాలి

### - మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన పిలుపు మేరకు ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేసే విధంగా భాగస్వాములు కావాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ కోరారు. అఖిల భారతీయ




జాతీయ జెండా ర్యాలీని ప్రారంభించిన ఎంఈఓ రుద్రపాటి శోభాచంద్ తదితరులు

విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 75 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో స్వాతంత్ర దినోత్సవ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించేందుకు నాయకులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రపాటి వసుంధరాదేవి, ఎబివిపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు తాడివాక రఘునాథ్‌బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి

**కొల్లిపర,అగస్టు 4 ప్రభాతవార్త:** మొక్కలు పెంచటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపరలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే శివకుమార్,ఎంపిపి భీమవరపు పద్మావతి స్థానిక



కొబ్బరి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్,ఎంపిపి భీమవరపు పద్మావతి

నాయకులతో కలసి కొబ్బరి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా నారాయణ ట్యాంకును అభివృద్ధి చేస్తూ చెరువు గట్లను బలోపేతం చేసి 2 లక్షల 82 వేల 422 రూపాయల వ్యయంతో 230 కొబ్బరి మొక్కలను పెంచుతున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచటం వలన వర్షాలు కూడా తగిన సమయంలో పడే అవకాశం ఉందన్నారు.వృక్షో రక్షిత రక్షతః అనే నినాదాన్ని ప్రజలు అమలు చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక,తహశీల్ధార్ నాంచారయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు,మండల ఉపాధ్యక్షులు అద్దంకి బోసుబాబు,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,పాలకేంద్రం అధ్యక్షుడు నెర్ల కుటుంబరెడ్డి,నాయకులు జొన్నల శివారెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,అడపా నారాయణరెడ్డి,అద్దంకి వేణుగోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, ఆగస్టు 4, ప్రభాతవార్తః** ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. పట్టణ 12 వార్డులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలుతెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేదా నశీం, వార్డు కౌన్సిలర్ కె యశోద, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తెనాలి, ఆగస్టు 4, ప్రభాతవార్తః** చినరావూరు ఐటిఐ కళాశాలలో ఉద్యోగిగా పనిచేస్తున్న మహిళ పట్ల కళాశాల ప్రిన్సిపాల్ లైంగిక వేధింపులకు పాల్పడటమేకాక ఆమెను కులం పేరుతో దూషించటం సిగ్గుచేటని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ సురేష్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెనాలి విచ్చేసిన అడిషనల్ ఎస్పీ అనిల్‌కుమార్‌ను కలిసి ఎంఆర్‌పిఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. మహిళా ఉద్యోగిని ఇబ్బందిపెట్టటమేకాక ఆమెను సస్పెండ్ చేయటం సిగ్గుచేటని మండిపడ్డారు. కేసును తప్పుదోవ పట్టించిన రూరల్ సిఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు పాల్గొన్నారు.



అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నేతలు

## ఎస్‌సి వర్గీకరణబిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

**తెనాలి, ఆగస్టు 4, ప్రభాతవార్తః** ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ సమావేశాల్లో చట్ట బద్దత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్రఅధ్యక్షుడు ఆర్ సురేష్‌మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక కొత్తపేటలోని తహశీల్ధార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహారదీక్షలు గురువారం 4 వ రోజుకు చేరాయి. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో చిలకా కిరణ్‌మాదిగ, అఖిల్, హోసన్నా, నాని, సుధీర్, సత్యం, కిషోర్ తదితరులున్నారు.

## చిరువ్యాపారులకు అండగా జగనన్న తోడు పథకం

**తెనాలి, ఆగస్టు 4, ప్రభాతవార్తః** చిరువ్యాపారులకు ఆర్థిక భరోసాగా జగనన్న తోడు పథకం దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం పట్టణంలోని చిరువ్యాపారులు 2140 మందికి రూ.10వేల చొప్పున జగనన్న తోడు పథకం క్రింద వడ్డీలేని రుణాన్ని లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేదా నశీం, వైస్‌ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కమీషనర్ ఎం జస్వంతరావు, మెప్మా అధికారులు, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## చందోలు గ్రామ ప్రజల విద్యుత్ సమస్యలు పరిష్కరించెందుకే ఉప విద్యుత్ కేంద్రం

**పిట్టలవానిపాలెం,,ఆగస్టు4,ప్రభాతవార్త:** మండల పరిదిలోని చందోలు గ్రామప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ఉపవిద్యుత్



ఉపవిద్యుత్ కేంద్రం ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి

కేంద్రాన్ని నిర్మించటం జరిగిందని డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి తెలిపారు.మండల పరిదిలోని చందోలు గ్రామంలో రూ.3 కోట్లరూపాయలతో నిర్మించిన 33/11కెవి ఉప విద్యుత్ కేంద్రాన్ని గురువారం డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మౌళిక సదుపాయాల కల్పనకు తాను కృషి చేస్తానన్నారు. నూతంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉప కేంద్రం వలన ప్రజల విద్యుత్ కష్టాలు తీరుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి షేక్ బాజీ,విద్యుత్‌శాఖ అధికారులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన దేవాలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత

### -చందోలు గ్రామంలోని శివాలయ అభివృద్ధి పనులకు శంకుస్ధాపన

**పిట్టలవానిపాలెం,ఆగస్టు4,ప్రభాతవార్త:**ప్రాచీన దేవాలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు.మండల పరిదిలోని చందోలు గ్రామంలో వేంచేసి యున్న అతి పురాతన లంగోద్భవ స్వామి దేవాలయమైన శివాలయంలో అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంఖుస్ధాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ శివాలయం అభివృద్ధి పనులకు సిజిఎఫ్ నిధుల నుంచి రూ.54లక్ష రూపాలయను మంజూరు చేయించటం జరిగిందన్నారు. ప్రభుత్వంతో పాటు అర్చకులు,గ్రామస్తులు కూడా సహాకారం అందిస్తేనే అభివృద్ధి సాద్యమవుతుందన్నారు. ఈ గ్రామంలో ముస్లీం జనాభా ఎక్కువగా ఉన్న స్థలంలో ఈ అభివృద్ధి జరగటం అందుకు గ్రామస్థులు కూడా సహాకరించటం హార్షణీయమన్నారు.శంఖుస్ధాపన పూజా కార్యక్రమంలో కనికచర్ల వెంకట శివప్రసాద్ దంపతులు పాల్గొన్నారు.దేవస్ధానం వంశపారంపర్య అర్చకులు దండిభట్ల వెంకటసుబ్బయ్య,సాంబమూర్తి శ్రీనివాసశాస్త్రీ,జానకీరామ్‌బాబు,నారాయణమూర్తి, సుబ్రహ్మణ్యశర్మ పూజా కార క్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు,మండల పరిషత్ అధ్యక్షులు షేక్ బాజీ,గ్రామ సర్పంచ్ విజయగౌరిదేవి,మునీర్,రహదారుల అభివృద్ధిశాఖ డైరెక్టర్ షేక్ హుస్సేన్,ఎండోమెంట్ ఏఈ ఆర్ చంద్రధరరావు,తహాశీల్దార్ ,ఎంపిడివో,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో అభివద్ధి పనులకు శంఖుస్ధాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి

## ఎస్‌ఐ శివప్రసాద్‌ను చూసి ఎంతో నేర్చుకోవాలి

**నిజాంపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్తః** బదిలీపై వెళ్ళిన ఎస్‌ఐ శివప్రసాద్‌ను చూసి నేటి డైరెక్ట్ ఎస్‌ఐలు నేర్చుకోవలసింది ఎంతో ఉందని రేపల్లె రూరల్ సిఐ శివశంకర్ అన్నారు. నిజాంపట్నం ఎస్‌ఐగా పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన ఎస్‌ఐ శివప్రసాద్‌కు ఆత్మీయ సన్మాన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పిటీషనర్ వస్తే ముందుగా పిటీషనర్ నుంచి పూర్తిగా వివరాలు తెలుసుకుంటాడని ఆయన అన్నారు. పిటీషనర్ నుంచి పూర్తి వివరాలు తెలిస్తే కేసు సాల్వ్ చేయటం చాలా తేలిక అన్నారు. అనంతరం ఎస్‌ఐ శివప్రసాద్‌ను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం ఎస్‌ఐ వాసు, అడవులదీవి ఎస్‌ఐ రమేష్, నగరం ఎస్‌ఐ రామకృష్ణ, చెరుకుపల్లి ఎస్‌ఐ వెంకటకొండారెడ్డి, భట్టిప్రోలు ఎస్‌ఐ సురేష్, న్యాయవాది బొర్రా శ్రీను, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.




బదిలీపై వెళ్ళిన ఎస్‌ఐ శివప్రసాద్‌ను సన్మానిస్తున్న రేపల్లె రూరల్ సిఐ శివశంకర్, ఎస్‌ఐలు

## విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో బోధించాలి

**నిజాంపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్తః** పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో బోధించాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ రేంజ్ బాపట్ల అధికారిణి నజ్మా ఖాతూన్ అన్నారు. గురువారం మండలంలోని దర్వేష్‌పాలెం మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల, అడవులదీవిలోని ఉర్దూ పాఠశాలలను ఆమె గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగ ఆమె ఉపాధ్యాయుల బోధన, జగనన్న గోరుముద్ద, విద్యార్థులకు అందిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ఎండిఎం పరిశీలించారు. బేస్‌లైన్ పరీక్ష రిజిస్టర్ పరిశీలించి అన్‌లైన్ చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పమిడిమర్రులో డాక్టర్ చదలవాడ పర్యటన

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

మండలంలోని పమిడిమర్రు గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన డాక్టర్ చదలవాడకు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం ఎంతమాత్రం శ్రద్ధ చూపడం లేదని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, యల్లమంద, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పక్కాగా తయారు చేయాలి

### - తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** బూత్ లెవల్ అధికారులు ఓటర్ల జాబితా తయారీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్

కార్యాలయంలో గురువారం జరిగిన బియల్వోల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. బియల్వోలు ఇంటింటికి తిరిగి మృతి చెందిన, గ్రామంలోని లేనివారి పేర్లను తొలగించాలన్నారు. అనర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నారు. ఓటరు కార్డుకు ఆధార్ లింక్ చేసేందుకు ఓటర్లలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల దరఖాస్తు ఫారాలలో కొన్ని మార్పులు చేసిందని, వాటిని అవగాహన చేసుకొని నిబంధనలు పాటించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## మదరసాలకు చేయూతనివ్వాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** మదరసాలకు చేయూతనందించడం ద్వారా అక్కడి పిల్లల విద్యాభాసానికి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక



మదరసాకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ముస్లీం నాయకులు

మదరసా అరబియా ఫాతిమా నిస్వాన్ బాలికల మదరసాకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. పిల్లలు మదరసాలలో ఉర్దూ భాషను నేర్చుకొంటున్నారని, అందుకు తన వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ ఉదారతను చాటుకొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజుమన్-ఎ-ఇస్లామియా సొసైటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), షేక్ రహంతుల్లా, లాం సుబానిమేస్త్రీ, షేక్ నాయుమ్ జానీ, లతీఫ్ ఉల్లా ఖాన్, అమీర్‌పీర్ మేస్త్రీ, ఖాజావలి(రియల్ ఎస్టేట్) అరిఫ్ మహబుల్లఖాన్ కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య సేవలు మరువలేనివి

### - కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు,

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు, పట్టణాభివృద్ధి మాజీ కార్యదర్శి దాసరిసోమయ్య మాస్టారు మృతి ఈ ప్రాంత ప్రజానీకానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సోమయ్య వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల స్పందించే తత్వమున్న దాసరి సోమయ్య ఎంతోమందికి మేలు చేసే విధంగా కృషి చేశారన్నారు. పట్టణాభివృద్ధి కార్యదర్శిగా పనిచేసిన సమయంలో పట్టణంలో మౌళిక వసతులు, అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. తొలుత దాసరి సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరేటి రామారావు, షేక్ యాసిన్ బాబా, గోగినేని పరశురామయ్య తదితరులు పాల్గొన్నారు.




## వరి వెదసాగు చేపట్టాలి

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** వరి వెదసాగు చేపట్టడం ద్వారా సాగులో ఖర్చులు తగ్గించుకోవచ్చని డిపిడి పి.రామాంజనేయులు కోరారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో



వెదపద్ధతిలో నాటిన వరిపైరును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

గత 15రోజుల క్రితం వరి వెదసాగు చేపట్టిన క్షేత్రాన్ని అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వెదసాగులో గడ్డి యాజమాన్యంలో మెలకువలు తెలియజేశారు. నారుమడి యాజమాన్యంలో జింక్, ఇనుము ధాతు లోపాల లక్షణాలు, వాటి నివారణ గురించి తెలిపారు. ఎడిఎ సునీత మాట్లాడుతూ జీవన ఎరువుల రకాలు, వాటిని వాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, దేగల వెంకట్రామయ్య, ఏఓ యలవర్తి అశ్విని గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం

**పొన్నూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని, ప్రతి ఒక్కరూ తల్లిపాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచి జాలాది యానాదిరావు కోరారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. యానాదిరావు మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే ముర్రుపాలు తాపించాలన్నారు. ముర్రుపాలు తాపిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ తల్లిపాల ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకే వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్, మహిళా పోలీసు, అంగన్‌వాడీ టీచర్ స్, తల్లులు పాల్గొన్నారు.



## దేవేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**తెనాలి, ఆగస్టు 4, ప్రభాతవార్తః** ఎన్‌టిఆర్ కుమార్తె కంఠంనేని ఉమామహేశ్వరి మరణంపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేతలు విజయసాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా తరలివచ్చి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అన్నాబత్తుని జయలక్ష్మీ, రావి సూర్యకిరణ్‌తేజ, గవిని దినేష్, నిమ్మకాయల రమ్య, దివి అనిత, కొండా రమాదేవి, జొన్నాదుల మహేష్,పలువురు టిఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగుయువత నాయకులు, తదితరులున్నారు.



# సంక్షేమ పథకాలతో సంతృప్తికర స్పందన

**- చాగంటివారిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలలో ప్రజల నుండి పారదర్శకమైన సంతృప్తికరమైన స్పందన లభిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ



ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్న జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు

కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించిన కరపత్రాలను గడపగడపకు తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి పంపిణీ చేశారు. నిబంధనల ప్రకారమే పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. పార్టీలకతీతంగాలీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంస్కరణలతో సరికొత్త పాలనా ఒరవడిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. పథకాల అమలులో లబ్ధిదారులకు ఏవైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిచేసి అర్హుల జాబితాలో ఉండేలా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరికీ పథకాలు అందించకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులు ప్రభుత్వం అందిస్తుందని వాటి ద్వారా సి.సి.రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు వినియోగిస్తామన్నారు. సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించి కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీలా గాయత్రి, ఎంపిపి మారూరి పద్మావతి, జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ, లక్ష్మయ్య, నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, ఎంపిడిఓ సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీప్రసాద్, ఇతర గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రతి ఇంటికి వస్తా..సమస్యలు తీరుస్తా

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వస్తానని, వారి సమస్యలు తీర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేటలో వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం కింద నూతనంగా ఎంపికైన 533 మంది లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మతం, పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక పెన్షన్ మంజూరు చేయాలంటే మరణించిన వారి స్థానంలో చేసేవారని, ఇప్పుడు అలా కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేస్తున్నారన్నారు. ఈ ఘనత జగన్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో పెన్షన్ కోసం పంచాయితీ కార్యాలయాల వద్ద ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఖచ్చితంగా 1వతేదీన తెల్లవారకముందే వృద్ధులకు వారి ఇంటి వద్ద పెన్షన్ అందుతుందన్నారు. గత 30 సంవత్సరాలలో పెదకూరపాడు నియోజకవర్గంలో 29,813 పెన్షన్‌లు మంజూరు చేయగా ఈ మూడు సంవత్సరాలలోనే 9294 పెన్షన్‌లు అదనంగా మంజూరు చేసి మొత్తం ఇప్పుడు ప్రతి నెల 39107 మందికి ప్రతి నెల 11.71 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నవరత్నాల పేరుతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సిఎం జగన్ ఇచ్చిన హామీల్లో 95 శాతానికి పైగా నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భూక్యా రజినిబాయి కృష్ణానాయక్, సర్పంచ్ కంభాల వీరబాబు, ఉప సర్పంచ్ జాని, వైస్ ఎంపిపి గంగసాని బాబు, నాగరాజు, మండలపార్టీ అధ్యక్షులు చిలకా చంద్రయ్య, సాయిరెడ్డి, అంబటి నారాయణ, సొసైటీ అధ్యక్షుడు చిన్న, యల్లమందయ్య, సమరం, బాజి, చినశ్రీను, నాగులు, మొగిలి శ్రీను, రంగిశెట్టి నరసింహారావు, అన్నం రామకృష్ణ, పున్నారావు, సంసోను తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిపాపన్నపాలెంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి గురువారం పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన



గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో విలేజ్ క్లీనిక్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో 45 రకాల మందులు, టెస్ట్‌లు ఉంటాయన్నారు. ప్రతి క్లినిక్‌లో ఇద్దరు డాక్టర్లు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. పిహెచ్‌సిలో ఒకరు, ఫీల్డ్‌లో ఒకరు సేవలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామాలను డాక్టర్లు దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నా, వేరే ప్రాంతాలకు పంపాల్సి ఉన్నా వైద్యులే సూచిస్తారని తెలిపారు. ఆరోగ్యశ్రీలోకి వచ్చే వైద్యసేవలు మొత్తం అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో పోలేరమ్మతల్లి ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గోపిరెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓర్సు జయమ్మ, ఎంపిటిసి తిరుపతయ్య, జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, నాయకులు పచ్చవ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మట్టి నమూనా పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నరసరావుపేట మార్కెట్‌యార్డు పరిధిలో ఉన్న మట్టి నమూనా పరీక్షా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి గురువారం పరిశీలించారు. మట్టి నమూనా పరీక్షా కేంద్రంలో ఉన్న సి.హెచ్.మీటర్, ఇ.సి.మోటర్, ఫ్లేమ్ ఫోటో మీటర్, కలారీ మీటర్, డిస్టిల్డ్ వాటర్ సెట్, అటామిక్ అబ్జర్వేషన్ ఫోటో మీటర్‌లను పరిశీలించారు. అవి వర్కింగ్ ఉన్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు. అన్ని పరికరాలను ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలన్నారు. పొలంబడి, మట్టి నమూనాలను త్వరితగతిన పరిశీలించి రైతులకు విశ్లేషణ ఫలితాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ జి.వరలక్ష్మి, ఏడిఏ మస్తానమ్మ, ఏఓ నరేంద్రబాబు, శివలలిత పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# సచివాలయ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. గురువారం మండలంలోని పెట్లూరివారిపాలెం



సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల, గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు తరగతి గదుల్లో సెల్‌ఫోన్లను ఉపయోగించవద్దన్నారు. నాడు - నేడు పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. హెచ్‌ఎం సెల్‌ఫోన్‌లో నాడు - నేడు పనులకు సంబంధించి ఆర్థిక లావాదేవీల యాప్ ఆగిపోవడంతో జిల్లా విద్యాశాఖాధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని ఆదేశాలిచ్చారు. సచివాలయంలో విఆర్ఓ డ్రస్ కోడ్‌లో లేకపోవడం, పంచాయితీ కార్యదర్శి సెలవు పెట్టకుండా విధులకు హాజరుకాకపోవడంతో కలెక్టర్ ఇరువురికి షోకాజు నోటీసులు జారీ చేశారు. మహిళా పోలీస్ విధులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఏపి ఎన్జీవో అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నరసరావుపేట తాలూకా ఏపి ఎన్జీవో అసోసియేషన్ యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసాయి. నామినేషన్ల పరిశీలన అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికల అధికారులు వారిని ప్రకటించారు. నరసరావుపేటకు ఎన్నికైన



వారు మూడు సంవత్సరాల పాటు ఆ పదవుల్లో కొనసాగుతారని ఎన్జీవో నిర్వాహకులు మణిరావు, జానీబాషా, ఎ.శ్యామ్‌సుందర్ శ్రీనివాస్‌లు తెలిపారు. అధ్యక్షులుగా మార్లపాటి రామకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా షేక్.జానీబాషా, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కోటేశ్వరరావు, నారాయణరావు, రవికుమార్, జాయింట్ సెక్రటరీగా రామాంజనేయరెడ్డి, ఝాన్సీ, బ్రహ్మేశ్వరరావు, మాణిక్యమ్మ, జాయింట్ సెక్రటరీగా ఎన్.శ్యామలాదేవి, కోశాధికారిగా సి.హెచ్.కోటిరెడ్డి, డిఇసి మెంబర్‌గా చంద్రమూర్తి ఎంపికయ్యారు.

# ఎస్ఆర్‌కెటి కాలనీలో కాటన్ సెర్చ్

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పట్టణ శివారు ప్రాంతమైన ఎస్ఆర్‌కెటి కాలనీలో పోలీస్ అధికారులు కాటన్ సెర్చ్‌ను గురువారం నిర్వహించారు. ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సి.ఐ.లు అశోక్‌కుమార్, భక్తవత్సలరెడ్డి, వెంకట్రావులు తెలియజేశారు. వారితో పాటు ఎస్.ఐ.లు, సుమారు 70 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని



కాటన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

20 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కాలనీలో పది మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం పూర్తి సమాచారంతో ఏదైనా నేరానికి పాల్పడి ఉంటే వారిపై కేసులు నమోదు చేస్తామని రూరల్ సి.ఐ.భక్తవత్సలరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.బాలనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పోస్టల్ ఉద్యోగులు గురువారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఆజాదీ కా అమృత మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై ఆగస్టు 13 నుండి 15 వరకు జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించినట్లు పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలియజేశారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

అన్ని వ్యాపార సంస్థల వారు వారి దుకాణాలపై జాతీయ జెండాను ఎగరవేయాలన్నారు. ప్రతి పోస్టల్ కార్యాలయంలో జాతీయ జెండా రూ.25లను అందుబాటులో ఉంటుందన్నారు. ఎక్కువ జెండాలు కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయాలని, రెండు రోజుల వ్యవధిలో వాటిని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలియజేశారు.

# ఓట్ల నమోదు సమయంలో జాగ్రత్త వహించాలి

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఓట్ల నమోదు సమయంలో తెలుగుదేశంపార్టీ నాయకులు జాగ్రత్తలు వహించాలని, దొంగ ఓట్లను అధికారపార్టీ నమోదు చేసే అవకాశం ఉంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. టిడిపి సానుభూతిపరుల ఓట్లను



తొలగించే అవకాశం అధికంగా ఉంటుందన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులపై ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుందన్నారు. స్థానికంగా లేరనే సాకుతో టిడిపి యువతను తొలగించే కుట్ర చేస్తారని తెలిపారు. ఇదే సమయంలో వైకాపాకు సంబంధించి దొంగ ఓట్లు నమోదు చేయకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. వార్డుల్లో బూత్‌లెవల్లో విస్తృతంగా పని చేయాలన్నారు. ప్రతి ఓటు అమూల్యమైందన్నారు. అర్హత ఉండి నమోదు కాకపోతే పార్టీకి నష్టమన్నారు. ఓటర్ల జాబితాపై సమగ్ర సమాచారం క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిల వద్ద ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పాత, నూతన ఓటర్ల జాబితాలను సరి చూసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు, పూనాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమృత సరోవర్ పథకంలో భాగంగా చెరువులు అభివృద్ధి

**శావల్యాపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:** అమృత సరోవర్ పథకంలో భాగంగా మంచినీటి చెరువులను అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా ఉపాధి పీడి జోసెఫ్ కుమార్ తెలిపారు. గురువారం మండలకేంద్రమైన శావలా ్యపురంలోని మంచినీటి చెరువును ఆయన సందర్శించారు. చెరువు అభివృద్ధి పనులు గురించి



వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడివో బొంత అర్జున్‌రావు, మండల స్థాయి అధికారులు, ఉపాధి సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మతల్లి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

**వినుకొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త:** స్థానిక వెల్లటూరు రోడ్డులోని అంకమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. కమిటీ నూతన అధ్యక్షులుగా వేముల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గుంజి వాసు, గౌరవాధ్యక్షులుగా గుంజి శేషయ్య, సెక్రటరీగా వల్లెపు శ్రీనివాస్, జాయింట్



సెక్రటరీగా చల్లా కొండలు, ట్రెజరర్‌గా తన్నీరు వెంకయ్య ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కుంచాల నాగరాజు, ధర్మవరపు సత్యం, కుంచాల తిరుమలరావు, బత్తుల రాజు, తన్నీరు, శ్రీనివాసరావు, ధర్మవరపు రామాంజనేయులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పూలమాలలతో సత్కరించి సన్మానించారు.

# దేవేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**పెదకూరపాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఇటీవల మృతిచెందిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కుమార్తె ఉమామహేశ్వరి ఆత్మహత్యపై సామాజిక మాధ్యమాల ద్వారా నిరాధార ఆరోపణలు చేస్తున్న గుర్రంపాటి దేవేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్.ఐ.ఈశ్వరయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఉమామహేశ్వరి ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అవమానకర ప్రకటనలు, వ్యక్తుల మనోభావాలు దెబ్బతినేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్నారని, నారా లోకేష్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో టిడిపి నాయకులు ఆర్తిమళ్ళ రమేష్, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ రాజగోపాలరావు, మహిళా నేతలు గంగినేని లీలావతి, సరిపూడి కృష్ణకుమారి, కోండ్రు పద్మలత, గారపాడు సర్పంచ్ మేడా రమణ తదితరులు ఉన్నారు.

# లైసెన్స్ ప్రాముఖ్యతను వివరించిన ఎస్.ఐ. ఈశ్వరయ్య

**పెదకూరపాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం సాయంత్రం వాహనాల తనిఖీలో భాగంగా త్రిబుల్ డ్రైవ్ చేస్తున్న విద్యార్థులకు ఎస్.ఐ. ఈశ్వరయ్య పలు సూచనలు చేశారు. లైసెన్స్ గురించి, వాహనాల ఇన్సూరెన్స్ గురించి, పొల్యూషన్ ఎందుకు చేయించుకోవాలో తెలియజేశారు.



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్.ఐ. ఈశ్వరయ్య

వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రైటర్ రోశయ్య, పీసీ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాశిపాడు, తమ్మవరం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం

**పెదకూరపాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాశిపాడు, తమ్మవరం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అధికార కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు కాశిపాడు గ్రామంలో, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తమ్మవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆయా గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అన్నిశాఖల అధికారులు పాల్గొనాలని తెలియజేశారు.



# ఆజాతీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు

**క్రోసూరు ఆగష్టు 4 ప్రభాత వార్త :** దేశ వ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు వాడవాడలా జాతీయ జెండాలు రెపరెపలాడుతున్నాయి. పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని బాబూ జగజ్జీవన్



జగజ్జీవన్‌రాం; అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు, వైసీపీ నాయకులు


రాం, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రోసూరు మండలంలోని దొడ్లేరులో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రనయం వచ్చి 75 ఏళ్ళు పూర్తైన సందర్భంగా ప్రతి ఒక్కరు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రాణాలు ఫణంగా పెట్టిన స్వాతంత్ర్య సమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**గుడ్ షెప్పర్డ్ ఏజెన్సీ ప్రారంబోత్సవం**

మండల కేంద్రమైన క్రోసూరులోని సెంటర్‌లో పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మి జోసఫ్ చందులు ఏర్పాటు చేసిన గుడ్‌షెప్పర్డ్ ఏజెన్సీ నూతన వ్యాపారం ను గురువారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అనుముల కోటిరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, జమీలా గఫూర్, గార్లపాటి దాసు, ఎంపిపి పెరుమాళ్ళపల్లి కోటయ్య, వెలది అప్పారావు, చిన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 75 తాళ్ళూరు టిడిపి నాయకుడు సుబ్బారెడ్డికి పరామర్శ

**పెదకూరపాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చిర్రా సుబ్బారెడ్డి అనారోగ్యానికి గురై ఇంటి వద్దనే ఉంటున్నారు. విషయం తెలుసుకున్న



మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఆయన స్వగృహానికి వెళ్ళి సుబ్బారెడ్డిని పరామర్శించారు. అలాగే సుబ్బారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుబ్బారెడ్డి త్వరగా కొలుకోని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కొమ్మాలపాటి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలపాటి శ్రీధర్ వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కోట్లాది రూపాయలతో రహదారుల అభివృద్ధి

**రేపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పట్టణాని ్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం స్థానిక అంకమ్మ చెట్టు వద్ద రోడ్ వైన్డింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద పోస్టాఫీస్ సెంటర్ నుంచి అంకమ్మచెట్టు వరకు, అంకమ్మచెట్టు నుంచి అరవపల్లి రోడ్‌లోని మున్సిపల్ లిమిట్స్ వరకు రూ.5.5కోట్లతో సిసి రహదారులను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌ఛైర్మన్ ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్త, అధికారులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**నిజాంపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సిఎం జగన్మోహనరెడ్డికి దక్కుతుందని వైసిపి నాయకుడు మోపిదేవి హరనాథ్ అన్నారు. గురువారం



నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైసిపి నాయకుడు మోపిదేవి హరనాథ్

మండలంలోని అడవులదీవిలో నూతనంగా మంజూరైన సంక్షేమ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత , వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేసి అందిస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయంలేకుండా పింఛన్లు అందిస్తునా ్నమన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఎన్ సుబ్బయ్య, సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు, ఎంపిడిఓ నాగలక్ష్మీ, ఇఓపిఆర్‌డి మల్లికార్జునరావు, వైసిపి నాయకుడు యార్లగడ్డ మదన్, హారీస్‌పేట, గుర్నాధనగర్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై బిజెపి తన తీరును మార్చుకోవాలి

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

ఎస్సీ వర్గీకరణపై బిజెపి తన తీరును మార్చుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మార్పీయస్ నాయకులు నాగరాజు, జి.నగేష్, రాజు, నరేష్, సంపత్, ప్రభాకర్, నాగరాజు, మణిపాల్ అన్నారు. 10వ రోజు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఎమ్మార్పీయస్ నిరసన దీక్షలను నిర్వహించింది. మాదిగల ఆవేదన ఆగ్రహ రూపంలోకి మారుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ఆమోదింపజేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలకు శిక్షణ

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

శంకరభారతీపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కాల్ట్ లో భాగంగా టెస్టింగ్ టూల్ ప్రోగ్రాం పై గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఇందులో డివిజన్‌లోని 45 మంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్‌పిలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం తొమ్మిది రోజుల పాటు జరగనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ జ్యోతికిరణ్ పాల్గొన్నారు. పాఠశాల విద్య బలోపేతానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ జి.శ్రీనివాసరెడ్డి, అభిగేల్, ప్రధానోపాధ్యాయులు ఇ.ఎం.సుభాని, జిపివిఎల్ వరప్రసాద్ పాల్గొన్నారు.

# గిరిజన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**యడ్లపాడు, అగస్టు 4, ప్రభాతవార్త :** ఈ నెల 9వ తేదిన గిరిజన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బి శ్రీను నాయక్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని బోయపాలెం, వంకాయలపాడు, ఉన్నవ, సంఘం గోపాలపురంతో తదితర గ్రామాల్లో ఎస్టీ ప్రజలను, నాయకులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీను నాయక్ మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణం లోని కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ హాల్లో ఏపీ



గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో గిరిజన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఎస్టీ ప్రజలు, నాయకులు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఎస్టీ ప్రజలకు ఎటువంటి న్యాయం జరగడం లేదన్నారు. ఐక్యరాజ్యసమితి ఎస్టీ ప్రజలకు ఉన్న ఏడు అంశాలను అమలు చేయమని 1992వ సంవత్సరం అగస్టు 9వ తేదిన అయా రాష్ట్రాలకు పంపించడం జరిగిందని, అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎస్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ఉన్న పథకాలను రద్దుచేస్తుందన్నారు. ఎస్టీ ప్రజలు ఇకనైనా కళ్ళు తెరచి ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాయకులు కుంభా నాగేశ్వరరావు, వి శ్రీనునాయక్, బి కోటేశ్వరరావు, కె అంజి నాయక్ వి హనుమంతరావు, జి జానకి రామ్ నాయక్, వి లక్ష్మీ బాయి, వి వేణు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుమని పది రోజులకే గుంతలమయంగా మారిన తారరోడ్డు

## అధికారుల పర్యవేక్షణ కరువు - లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం

**కారంపూడి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం లక్షల రూపాయలను కేటాయించింది. ప్రతీ గ్రామానికి రోడ్లు నిర్మించి రవాణాకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఆలోచనతో ప్రభుత్వం చూస్తుంటే అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం రోడ్లు నిర్మించేందుకు చూస్తున్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామం నుంచి పిన్నెల్లి గ్రామం వరకు స్పెషల్ రిపేర్ గ్రాంట్ రూ. 3.44కోట్లతో గత 10 రోజుల నుంచి తార రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కరువటంతో కాంట్రాక్టర్లు తారరోడ్డు పనులు చేపడుతుండటంతో బీటలు వేసి రోడ్డు నెర్రలిచ్చింది. కొన్ని చోట్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. సుమారు 3కి.మీల మేరకు గుంతల మయంగా మారాయి. రెండేళ్ళపాటు ఉండాల్సిన రోడ్డు పట్టుమని పది రోజులకే అధ్వాన్నంగా మారటంతో మండలంలోని లక్ష్మీపురం, రెడ్డిపాలెం గ్రామస్థులు విమర్శిస్తున్నాడు. లక్ష్మీపురం గ్రామస్థుడు నిత్యం దాచేపల్లి గ్రామాలకు వెళ్ళాలంటే ఈ మార్గం ద్వారానే వెళ్ళాల్సి ఉంది. నాగులేరు పట్టె పరివాహక గ్రామస్థులు డివిజన్ కేంద్రానికి ఈ రోడ్డు ద్వారానే వెళ్తుంటారు. అప్పుడే కొట్టుకొని పోయి అద్వాన్నంగా మారిందని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి తదితరులు విలేకరుల వద్ద వాపోయారు. లక్షల రూపాయలు దుర్వినియోగమవుతుందని, పర్యవేక్షించాల్సిన అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు వేసిన తారరోడ్డు పరిశీలించి నాణ్యత లోపించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అధ్వాన్నంగా మారిన తారరోడ్డు తీసి అదే స్థానంలో మరమత్తులు చేస్తున్నారు. రెండేళ్ళ పాటు ఉండాల్సిన రోడ్డు అప్పుడే మరమత్తులు చేస్తుండటంతో పలువురు చర్చించుకుంటున్నారు.



రోడ్డు వేసిన కొద్ది రోజులకే గుంతలమయంగా మారిన తారరోడ్డు, బీటలు వారిన దృశ్యం

**ఆర్ అండ్ బి జెఈ రామారావు**

రోడ్డును పరిశీలించామని నల్లమట్టి పోయటం వలన రోడ్డు అధ్వాన్నంగా మారిందని ఆర్ అండ్ బి జెఈ రామారావు ప్రభాతవార్తకు తెలిపారు. ఎప్పటికప్పుడు పనులు పరిశీలిస్తున్నామని అధ్వాన్నంగా మారిన చోట ప్యాచ్ వర్కులు చేస్తున్నారన్నారు.

# ప్రతి ఒక్కరి ఇంటికీ చేరువలో నవరత్నాలు

**మాచర్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డులలో వడ్డెర బస్తీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వవిప్,



ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే పిఆర్కే, పివిఆర్‌లను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని 12,13 వార్డులలో వారు అడుగుపెట్టగానే పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, గజమాలతో సత్కరించారు. అనంతరం పిఆర్కే మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అవినీతిరహితంగా అర్హులైన ప్రజలకు నేరుగా వారి ఖాతాలలో నగదు వేస్తున్నారన్నారు. నవరత్నాల పథకాల ద్వారా అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయాలు ఏర్పాటు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తురక కిషోర్, కమీషనర్ రమణబాబు, యరబోతుల శ్రీను, శ్రీనివాసశర్మ, పమ్మి శ్రీనివాసరెడ్డి, సంతోష్‌రావు, చిన ఏసోబు, పోలా శ్రీను, బోయ రఘురామిరెడ్డి, ఏడుకొండలు, బాజి తదితరులున్నారు.

# బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రీరామరక్ష

**మాచర్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా॥ లక్ష్మీప్రసన్న పాల్గొని గురువారం మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు మంచి పౌష్టికాహారం



సమావేశంలో మాట్లాడుతున్న డా॥ లక్ష్మీప్రసన్న

తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సకాలంలో తీసుకొని చిన్నారులను ఆరోగ్యంగా ప్రసవించటమే కాకుండా, వారికి పుష్టిగా పాలిచ్చేందుకూ దోహదపడుతుందన్నారు. బిడ్డ పుట్టిన 20ని॥లకు బిడ్డకు తల్లిపాలు పట్టించటం ఆ బిడ్డకు శ్రీరామరక్ష అని డా॥ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లీలావతి మాట్లాడుతూ ప్రతి ఏటా ఆగస్టు నెలలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా టీచర్లకు సూచనలిచ్చారు. 7,8,9,10,28 వార్డుల అంగన్‌వాడీ టీచర్స్ గర్భవతులు, బాలింతలకు అంగన్‌వాడీ సెంటర్ ద్వారా వచ్చే గుడ్డు, పాలు, పౌష్టికాహారం తీసుకోవటం వలన పుట్టే బిడ్డ బలంగా, పుష్టిగా ఉంటుందని టీచర్స్ బాలింతలకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ ఎల్ అరుణ, బి సుమతి, సుబ్బలక్ష్మి, శివకుమారి, పార్వతి, ఎఎన్‌ఎం, ఆసుపత్రి సిబ్బంది తదితరులున్నారు.

# తల్లి పాలలో వ్యాధి నిరోధకశక్తి అధికం

**దుర్గి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**

తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం దుర్గి బుడగ జంగాల కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల విశిష్టతను వివరిస్తూ అమృతం కంటే విలువైనవి అమ్మ ముర్రు పాలన్నారు. శిశువు జన్మించిన గంటలోపే శిశువుకు తల్లిపాలు త్రాగించాలన్నారు. ముర్రు పాలలో వా ్యధినిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. ముర్రుపాలు త్రాగించటం వలన శిశువు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యకరంగా, ధృడంగా ఉంటారన్నారు. ఆరు నెలలు వరకు శిశువుకు తల్లిపాలే వాడాలని, రెండు సంవత్సరాల వరకు పాలతో పాటు పౌష్టికాహారం అందించాలన్నారు. అంతకముందు వారోత ్సవ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎయన్‌యం శివమ్మ, అంగన్‌వాడీ టీచర్ భీమా లీలావతి, ఆశా వర్కర్లు ఏసమ్మ, మేరి మల్లిక తదితరులు పాల్గొన్నారు.



# చెట్లను నాటుద్దాం...కాలుష్యాన్ని నివారిద్దాం

**దుర్గి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**చెట్లను నాటి కాలుష్యాన్ని నివారిద్దామని ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, ఎంపిడిఓ బాలునాయక్‌లు అన్నారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర ్భంగా ర్యాలీ నిర్వహించి చెట్లను నాటడం వలన కలుగు ఉపయోగాలను వివరించారు. కార్యాలయ



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిపి, ఎంపిడిఓ

ఆవరణలో పలు రకాల చెట్లను నాటారు. గుంతలమయంగా ఉన్న కార్యాలయ ఆవరణాన్ని ఇటీవల మెరక లేపి ఆవరణ చుట్టూ పూల మొక ్కలతో పాటు వివిధ రకాల చెట్లను నాటారు. కార్యక్రమంలో ఎపివో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు, యన్ఆర్ఈజియస్, మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌పై తప్పుడు పోస్ట్‌లు పెట్టిన దేవేంద్రరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** నారా లోకేష్‌పై తప్పుడు పోస్ట్‌లు పెట్టిన దేవేంద్రరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ సిఐ జి రాజేశ్వరరావుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం పిర్యాదు చేశారు. ఆ పిర్యాదులో శవరాజకీయాలే ప్రధాన అంశంగా



పట్టణ సిఐ జి రాజేశ్వరరావుకు వినతిపత్రం అందిస్తున్న తెలుగు మహిళ, పార్టీనాయకులు

రాజకీయాలు చేస్తున్న వైసిపి నాయకులు యన్‌టీఆర్ కుమార్తె ఆత్మహత్యకు కారణం టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ అని తప్పుడు ఆరోపణలు చేసిన గుర్రంపాటి దేవేందర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, అతనిపై కేసు నమోదుచేయాలని పిర్యాదు చేశారు. దేవేందర్‌రెడ్డి పెట్టిన తప్పుడు పోస్టింగులు ఆధారంగా ఒక వర్గం వ్యక్తులు దుష్ప్రవర్తనతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని వారు పిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిందని, కుటుంబసభ్యులు, రాజకీయ సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించేటట్లు ప్రచారం చేయబడుతుందని వారు ఆరోపించారు. నారా లోకేష్‌పై వైయస్‌ఆర్‌సిపి చేస్తున్న ఇలాంటి ఉద్దేశ్యపూర్వక ప్రచారం వెనుక నేరపూరిత కుట్ర దాగిఉందని వారు అన్నారు. ఈ పోస్ట్ మా మనోభావాలను, భావోద్వేగాలను తీవ్రంగా గాయపరచిం దని వారు పేర్కొన్నారు. రాజకీయ వర్గాల మధ్య శత్రుత్వాన్ని, ద్వేషాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఇలాంటి తప్పుడు పుకార్లను వ్యాప్తి చేయటంలో నేరపూరిత కుట్ర ఉందని కావున సమగ్ర విచారణజరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పిర్యాదులో కోరారు. పిర్యాదు చేసిన వారిలో టిడిపి రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# వేలూరు రోడ్డులో వర్షాలకు పడిన పెద్దగుంతను పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** ఇటీవల పడుతున్న వర్షాల కారణంగా వేలూరు రోడ్డులో పెద్ద గుంత పడింది. ఈ కారణంగా ఈ మార్గంలో వెళ్లే ప్రజలు, స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, డిఈ తోట వెంకటరమణలు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఆదేవిధంగా శారదా హైస్కూల్ రోడ్, సాయికార్తిక్ సెంటర్, గణపవరం డొంక సెంటర్ ప్రాంతాలలో వర్షాకాలం కారణంగా రోడ్లపై వర్షపునీరు, మురుగునీరు ప్రవహిస్తున్నాయి. ఆ ప్రాంతాలను పరిశీలించిన ఛైర్మన్, కమీషనర్, జెసిబి ద్వారా ఆ ప్రాంతాలలో కాలువలలో పూడికలు తీయించి, ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడాలని మున్సిపల్ డిఈని ఆదేశించారు. అదేవిధంగా వేలూరు రోడ్డులో గుంతను కూడా వెంటనే పూడ్చించే విధంగా ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులను ఛైర్మన్ ఆదేశించారు.



వేలూరు రోడ్డులో పడిన గోతిని పరిశీలిస్తున్న ఛైర్మన్ రఫాని, కమీషనర్ గోవిందరావు, డిఈ రమణ

# సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** పాఠశాలలు బలోపేతం కావాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరిగా అవసరమని మర్రిచెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి



ప్రధానోపాధ్యాయుడు పోటు శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన మానిటరింగ్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న పథకాల గురించి వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 13వ తేదీనుండి 15వ తేదీవరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయలు ఎ నీలిమ, వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శి కామేశ్వరరావు, పేరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# దత్తసాయి పీఠంలో అన్నదానం

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** పట్టణంలోని దత్తసాయి పీఠంలో జయజయసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్తసాయి సన్నిధిలో శ్రావణమాసం మొదటి గురువారం




సందర్భంగా దత్తసాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరకొండ సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి బాలాజి, మానేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం..

# జలమైన పొలాలు..కాలనీ

**యడ్లపాడు, అగస్టు 4, ప్రభాతవార్త :** బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా మండలంలో కుండపోత వర ్షం గురువారం మధ్యాహ్నసమయంలో పడింది. సుమారు గంటపాటు





కురిసిన వర్షానికి లోతట్టు పొలాలు జలమైకాగా బోయపాలెం గ్రామంలోని లంబాడి కాలనీ నీటితో నిండి పోయింది. కురిసిన భారీ వర్షంతో నీరు ప్రవహించే వసతి లేకపోవటంతో కాలనీలో మోకాళ్ళు లోతున నీరు నిలవటంతో గృహాలలోకి వర్షపు నీరు చేరుకుంది. కాలనీవాసులు ఇబ్బందులు పడక తప్పలేదు. అంతే కాకుండా ఇప్పటి వరకు అతి ఉష్ో ్టగ్రతల కారణంగా సరిఅయిన వర ్షం లేక వడలిపోతున్న పంటలకు ప్రాణంపోసిన విధంగా ఉందని రైతులు అంటున్నారు. ఎడతెరపని విధంగా కురుస్తున్న వర్షాలకు పొలాలలో ఉన్న చిన్నపాటి గుంటలు నీటితో కళకళలాడుతన్నాయి. అదేవిధంగా పొలాలకు నీరు సంవృద్ధిగా సరిపోవటంతో పల్లపు పొలాలలో నీరు నిల్వ అవుతుందని, వాటిని బయటికి పంపే పనిలోనిమగ్న మైనామని రైతులు తెలుపుతున్నారు.

